నమస్తే ఉదయం
తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 324 | పేజీలు: 4 | వెల: 4/- | గురువారం ● 06, జూన్ 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి

సీఎం పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా

ఒడిశా,జూన్5(నమస్తే ఉదయం): ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా చేశారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో సీఎం పదవికి ఆయన రాజీనామా చేశారు. గవర్నర్ రఘుబర్ దాస్ ను కలిసి, తన రాజీనామా లేఖను అందించారు. కొద్దిసేపటికి.. నవీన్ పట్నాయక్ రాజీనామాను ఆమోదిస్తున్నట్లు గవర్నర్ ప్రకటించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యేంతవరకు తాత్కాలిక ముఖ్యమంత్రిగా ఉండాలంటూ నవీన్ పట్నాయక్ ను కోరారు. ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలతోపాటు పార్లమెంటు ఎన్నికలు కూడా నిర్వహించారు. ఈ రెండు ఎన్నికల్లోనూ బీజేపీ

మిగతా.. 2లో

17వ లోక్‌సభ రద్దు కోరిన ప్రధాని

- రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ

న్యూఢిల్లీ,జూన్5(నమస్తే ఉదయం): సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ్డ తరుణంలో, కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు వీలుగా నరేంద్ర మోదీ బుధవారం ప్రధాని పదవికి రాజీనామా చేశారు. ఆయన రాష్ట్రపతి భవన్‌కు చేరుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా సమర్పించారు. అలాగే, 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు. రాష్ట్రపతి దీనిని అంగీకరించి, తాత్కాలిక ప్రధానమంత్రిగా కొనసాగాలని కోరారు. ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము మధ్య భేటీకి సంబంధించిన దృశ్యాలు వెలువడ్డాయి. ఢిల్లీలో ఎన్డీఏ సమావేశానికి ముందు ప్రధాని మోదీ తన రాజీనామాను అధ్యక్షుడు ముర్ముకు సమర్పించారు. ప్రధాని పదవికి రాజీనామా చేసిన మోదీ, ఈ సాయంత్రం జరిగే ఎన్డీఏ కూటమి సమావేశంలో మరోసారి ఆయన్ను పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో 17 వ లోక్‌సభను రద్దు చేయాలని రాష్ట్రపతి ముర్ముకు సిఫారసు చేశారు. జూన్ నెల 7వ తేదీన బీజేపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరుగుతుంది.

ఈ సమావేశంలో బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఎన్నుకుంటారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 240 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఎన్డీఏ కూటమికి 293 స్థానాలు, ఇండియా కూటమికి 263 స్థానాలు దక్కాయి. ఎన్డీఏ 272 సీట్ల మ్యాజిక్ ఫిగర్ దాటడంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతిని కూటమి నేతలు కోరబోతున్నారు. జూన్ నెల 8వ తేదీన మరోసారి మోదీ దేశ ప్రధానిగా ప్రమాణం చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. నిజానికి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి 294 సీట్లతో మెజారిటీ వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం ఉంది. బీజేపీకి సొంతంగా మెజారిటీ రాలేదు. దీంతో ఎన్డీయే మిత్రపక్షాలు తప్పుకునే

మిగతా.. 2లో

కేంద్రమంత్రి పదవిపై అరుణ హాట్ కామెంట్స్

మహబూబ్‌నగర్,జూన్5(నమస్తే ఉదయం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించిన మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థానంలో బీజేపీ అభ్యర్థి డీకే అరుణ సంచలన విజయం కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. వంశీచందర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగారు. ఆయనపై డీకే అరుణ స్వల్ప ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈరోజు(బుధవారం) మీడియాతో డీకే అరుణ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాసీఎం రేవంత్‌రెడ్డికు డీకే అరుణ కౌంటర్ ఇచ్చారు. సొంత నియోజకవర్గం మహబూబ్‌నగర్‌నుముఖ్యమంత్రి రేవంత్ గెలిపించుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. కేంద్రమంత్రి పదవి కోసం తాను ప్రయత్నాలు చేయనని.. పార్టీ నిర్ణయం తీసుకుంటోందని తెలిపారు. ముఖ్యమంత్రి పదవికి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని సొంత పార్టీ నుంచే డిమాండ్ వస్తోందని చెప్పారు. నల్లగొండ, భువనగిరిని గెలిపించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్ నుంచి రేవంత్ కు ఇబ్బంది తప్పదని హెచ్చరించారు. ప్రధానిగా ఉండకూడదని చెప్పడానికి రేవంత్ ఎవరు? అని ప్రశ్నించారు. 14స్థానాలు గెలుస్తామని.. కాంగ్రెస్ 8స్థానాలే గెలవటంపై రేవంత్ ఏమంటారు? అని నిలదీశారు. రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రజలు గుర్తించటం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోకుంటే ఇబ్బంది పడతారని డీకే అరుణ పేర్కొన్నారు.

రాహుల్ ఏ సీటును వదులుకుంటారు?

- ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇదే చర్చ
- రాయబరేలిని చెల్లికోసం వదులుకుంటారని టాక్

న్యూఢిల్లీ,జూన్5(నమస్తే ఉదయం): రెండుచోట్ల గెలిచిన రాహుల్ గాంధీ ఏ స్థానం వదులుకుంటారన్నది చర్చగా మారింది. వయనాడ్, రాయబరేలి నుంచి గెలిచిన రాహుల్ ఈ రెంటిలో ఏదో ఒకస్థానం నుంచి రాజీనామా చేయాల్సిందే. ఈ క్రమంలో యాన రాయబరేలికి రాజీనామా చేసి, చెల్లి ప్రియాంకను ఇక్కడ గెలిపించాలని చూస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెరుగైన పనితీరు కనబరిచిన కాంగ్రెస్.. అనేక చోట్ల అధికార భాజపాకు గట్టిపోటీ ఇచ్చింది. అగ్రనేత రాహుల్ గాంధీ.. వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల నుంచి 3లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆయన

మిగతా.. 2లో

సిఎం రేవంత్‌తో విజేతల భేటీ

- అభినందనలు తెలిపిన పలువురు ఎంపిలు

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ 8 స్థానాల్లో విజయం సాధించిన కాంగ్రెస్ ఎంపిలు హైదరాబాద్ చేరుకున్నారు. ఈ క్రమంలో బుధవారం ఉదయం హైదరాబాద్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఆయన్ను కాంగ్రెస్ ఎంపీలు కలిశారు. ఎంపీలు కడియం కావ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి సీఎంను కలిసి సన్మానించారు. వారితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన వారిని రేవంత్ అభినందించారు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా పేరొందిన చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరిలో తన సమీప ప్రత్యర్థి బూర నర్సయ్య గౌడ్‌పై 2,22,170 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అటు, సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య వరంగల్ నుంచి 2,20,339 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అటు, చామల కిరణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిసారు. తన గెలుపునకు సహకారం అందించినందుకు ఈ సందర్భంగా మంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రిని సత్కరించారు. ఇరువురు నేతలు ఎన్నికల ప్రచారం, ఓటింగ్, ఎక్కడెక్కడ ఎంత మెజార్టీ వచ్చిందోననే అంశాలపై చర్చించుకున్నారు. తెలంగాణలోని 17 ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ 8 స్థానాల్లో విజయం సాధించగా.. బీజేపీ 8 స్థానాల్లో విజయం సాధించింది. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ స్థానాన్ని నిలబెట్టుకుంది. అయితే, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క స్థానం కూడా

మిగతా.. 2లో

శ్రీలంకను వణికిస్తున్న భారీ వర్షాలు..

- ఒక్కరోజే 10 మంది మృతి

రతన్‌పూర్,జూన్5(నమస్తే ఉదయం): శ్రీలంకను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి దేశమంతా అతలాకుతలమైంది. భారీ వర్షాల కారణంగా దేశంలోని పలు ప్రాంతాలు నీటమునగగా.. బలమైన ఈదురుగాలులకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. దేశ రాజధాని

మిగతా.. 2లో

ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

- మోడీ నాయకత్వంపై విశ్వాసం ప్రకటించిన నేతలు
- ఎన్డీఏ పక్ష నేతల మూకుమ్మడి మద్దతు
- రాష్ట్రపతిని కలసి లేఖ అందచేయనున్న నేతలు
- 8న ప్రధానిగా మోడీ మరోమారు ప్రమాణం

న్యూఢిల్లీ,జూన్5(నమస్తే ఉదయం): ఎన్డీయే పక్షనేతగా నరేంద్రమోదీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు భాగస్వామ్య పార్టీల నేతలు తీర్మానించారు. దిల్లీలోని ప్రధాని నివాసంలో జరిగిన సమావేశానికి తెదేపా అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, జేడీయూ అధ్యక్షుడు నీతీశ్ కుమార్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, సీనియర్ నేతలు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేడీఎస్ నేత కుమారస్వామి, చిరాగ్ పాశ్వాన్ తదితరులు హాజరయ్యారు. మోదీ సారథ్యంలో పదేళ్లుగా ప్రజాసంక్షేమ విధానాల కారణంగా 140 కోట్ల మంది దేశ ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి

మిగతా.. 2లో

ఉత్తరకాశీలో ఘోర విషాదం..

- హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందం
- ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం
- నలుగురు మృతి, చిక్కుకున్న మరో 18 మంది యాత్రికులు

న్యూఢిల్లీ,జూన్5(నమస్తే ఉదయం): ఉత్తరకాశీలో ఘోర విషాదం చోటుచేసుకుంది. హిమాలయాల్లో ట్రెక్కింగ్ వెళ్లిన బృందంలో నలుగురు మృతి చెందారు. ఉత్తరాఖండ్‌లోని ఎగువ హిమాలయ పర్వతాల్లో సహస్త్రతల్ వద్దకు 22మందితో కూడిన బృందం ట్రెక్కింగ్‌కు వెళ్లింది. వీరిలో నలుగురు మృతి చెందగా..

మిగతా.. 2లో

అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా

- మంత్రివర్గ భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,జూన్5(నమస్తే ఉదయం): సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గం చివరిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా మోదీ కేబినెట్‌కు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన మాట్లాడారు. ఫలితాల్లో నంబర్ల గేమ్ కొనసాగుతూనే ఉంటుంది. ఇది రాజకీయాల్లో భాగమే. దశాబ్ద కాలంలో దేశ అభివృద్ధికి సర్కార్ ఎంతో కృషి చేసింది. అందుకు మీరూ ఎంతో శ్రమించారు. దీన్ని ఇలాగే కొనసాగించండి. అవినీతిపై పోరాటం మరింత పటిష్ఠంగా

మిగతా.. 2లో

మా అసోసియేషన్ నుండి నటి హేమ సస్పెండ్

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): టాలీవుడ్ నటి హేమకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను ఆమెను సస్పెండ్ చేస్తూ 'మా' అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మా అసోసియేషన్‌లో నటి హేమ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మా అసోసియేషన్ అధ్యక్షుడు, హీరో మంచు విష్ణు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే మా అసోసియేషన్ గ్రూప్‌లో సందేశం పంపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సభ్యత్వం శాశ్వత రద్దుపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో గత నెల 20న తెలుగు సినీ నటి హేమ దొరికిపోయిన విషయం తెలిసిందే. మొదటగా ఆమె తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయింది. బెంగళూరు రేవ్

మిగతా.. 2లో

రాహుల్ ఏ సీటును వదులుకుంటారు?

(మొదటి పేజీ తరువాయి)

ఏదో ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి పరిమితమవుతారా? లేక ఆపన్నహస్తం అందించిన వయనాడ్ నుంచే కొనసాగుతారా?అనే విషయంపై ఆసక్తి నెలకొంది. వయనాడ్ లోక్‌సభ స్థానం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో వయనాడ్ జిల్లాలో రెండు ఎస్టీ రిజర్వ్‌డ్ కాగా మలప్పురంలో ఒకటి ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా కూడా ఎక్కువే. కోజికోడ్ జిల్లాలో క్రైస్తవ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పంటలకు మద్దతు ధర, పంట నష్టం, గిరిజనుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఇక్కడ బలంగా ఉండటంతోపాటు.. జాతీయ స్థాయిలో విపక్ష కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రాహుల్ అయ్యే అవకాశాలున్నాయంటూ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేశాయి. చేసిన అభివృద్ధి, స్థానిక సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడం వంటివి ప్రస్తావించిన కాంగ్రెస్.. కల్పెట్టాలో ఏప్రిల్ 3న రాహుల్ నిర్వహించిన రోడ్ షో ద్వారా దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. గతంలో మిత్రపక్షంగా ఉన్న ఐయూఎంఎల్ జెండాలను ప్రదర్శించడం ఇబ్బందికరంగా మారడంతో.. ఈసారి పార్టీ జెండాలను పక్కనపెట్టి రంగు రంగుల బెలూన్లను ప్రదర్శించి వివాదం లేకుండా చూసుకోవడం వంటివి కలిసొచ్చిన అంశంగా విశ్లేషకులు చెబుతున్నారు. భాజపా, వామపక్ష పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. సీపీఐ నుంచి అన్నీరాజా, భాజపా నుంచి ఆ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ పోటీలో కొనసాగారు. ఈ నియోజకవర్గం గురించి పట్టించుకోవడం లేదని రాహుల్ గాంధీపై ప్రత్యర్థులు విమర్శలు చేశారు. ఒకవేళ ఉత్తరాది నుంచి పోటీచేసి గెలిస్తే ఆయన రాయ్‌బరేలీకి వెళ్లిపోతారని కాషాయ పార్టీ ప్రచారం చేసింది. అయినప్పటికీ.. వయనాడ్ నుంచి రెండోసారి 3.64లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు. రాయ్‌బరేలీ గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు కంచుకోటగా కొనసాగుతోంది. 1951 నుంచి ఈ నియోజకవర్గంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఫిరోజ్ గాంధీ, సోనియాగాంధీ వంటి అగ్రనేతలు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడంతో బరిలో దిగిన రాహుల్.. భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. రాహుల్ రాయ్‌బరేలీని వదులుకుంటే అక్కడ నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యూహంతోనే ఆమెను సార్వత్రిక ఎన్నికల్లో వేరే చోట నుంచి బరిలో దింపలేదనే వాదనా ఉంది. ఇదే విషయాన్ని ఎన్నికలకు ముందు పరోక్షంగా ప్రస్తావించిన ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్.. ప్రియాంక దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ మోదీ అసత్యాలను ఎండగడుతున్నందునే ప్రస్తుత ఎన్నికల్లో పోటీలో ఉంచలేదని అన్నారు. ఎక్కడైనా ఉప ఎన్నిక ద్వారా ఆమె పార్లమెంటుకు వెళ్లవచ్చని జోస్యం చెప్పడం చూస్తుంటే, అది రాయ్‌బరేలీ కావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



ఫోన్ ట్యాపింగ్ కేసును

సుమోటోగా స్వీకరణ

పలువురికి నోటీసులు జారీ

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజుకో మలుపు తిరుగుతోంది. తాజాగా ఈ కేసును హైకోర్టు సుమోటోగా తీసుకుంది. న్యాయమూర్తుల ఫోన్లు ట్యాప్ చేయడంపై ఆందోళన వ్యక్తం చేసింది. దీనిని జాతీయ భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పేర్కొంది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించాలని తెలిపింది. మీడియాలో వచ్చిన వివిధ కథనాలను సుమోటోగా స్వీకరించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం.. దానిపై విచారణ చేపట్టింది. ఫోన్ ట్యాపింగ్ కేసుపై పూర్తి వివరాలతో నాలుగు రోజుల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని.. చీఫ్ సెక్రటరీ, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జులై 3 తేదీకి వాయిదా వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై బిగ్ టీవీలో ప్రత్యేక కథనాలు ప్రసారమయ్యాయి. హైకోర్టు న్యాయమూర్తులతో పాటు రాజకీయ నేతలు, వ్యాపారస్థుల ఫోన్లు ట్యాప్ చేసినట్లు బిగ్ టీవీలో వరుస కథనాలు ప్రసారమయ్యాయి.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సంచలనం రేపింది. ప్రణీత్ రావు, ప్రభాకర్, భుజంగరావు, రాధాకిషన్ రావులు ఇచ్చిన వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. 2018 నుంచి రాష్ట్రంలో అందరు అధికారులు, నేతల ఫోన్లను ట్యాప్ చేసిన డేటాను.. 2023లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మాయం చేశారు. హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసి.. నాలాల్లో పడేసినట్లు చెప్పారు. ఈ ఫోన్ ట్యాపింగ్ వెనుకంతా ఉన్నది గులాబీ బాసేనన్న నిజాన్ని బట్టబయలు చేశారు.

అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా

(మొదటి పేజీ తరువాయి)

మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతిని కొందరు కీర్తిస్తున్నారు. ఈ సారి అవినీతిని రూపుమాపడంపై ఎన్డీయే దృష్టి సారిస్తుంది. ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా అవతరిస్తుంది. మనమంతా సమష్టిగా కృషి చేస్తే సరికొత్త అధ్యాయాన్ని లిఖించవచ్చు. ఇదే ప్రజలకు మోదీ హామీ అని ప్రధాని అన్నారు.

ఇందుకు కూటమి కట్టుబడి ఉంది..కొందరు 10 గంటలు పనిచేస్తే.. నేను దేశం కోసం 18 గంటలు శ్రమిస్తా. వారు రెండు అడుగులు వేస్తే.. నాలుగు అడుగులతో ముందుకు సాగుతా. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు. సమావేశం అనంతరం ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. జూన్ 8న మోదీ ప్రధానిగా మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ కార్యక్రమం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

మా అసోసియేషన్ నుండి

నటి హేమ సస్పెండ్

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలో ఉన్న హేమ.. హైదరాబాద్ ఫాంహౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నట్లు వీడియో రూపంలో విడుదల చేసి పోలీసులతో పాటు అందరినీ తప్పు దారి పట్టించింది. ఈ విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు అమెను అరెస్ట్ చేసింది. తర్వాత సీసీబీ పోలీసులు ఎదుట విచారణ చేశారు. అయితే డ్రగ్స్ కూడా సప్లై చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో అనేకల్ నాల్గో అడిషనల్ సివిల్, జేఎంఎఫ్‌సీ కోర్టులో హేమను హాజరుపరిచారు. ఇందులో భాగంగా ఆమెకు జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

సిఎం రేవంత్‌తో విజేతల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

గెలుచుకోలేకపోయింది. 2, 3 చోట్ల తప్ప అన్ని స్థానాల్లోనూ మూడో స్థానంలో ఉంది. అటు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఉప ఎన్నికలోనూ కాంగ్రెస్ విజయం సాధించింది. ఈ క్రమంలో కాంగ్రెస్‌కు 65 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారు అదనం. మంగళవారం ఫలితాల చివరి వరకూ బీజేపీ, కాంగ్రెస్ మధ్య టఫ్ ట్ సాగింది.

పవన్‌కు వెంకటేశ్ అభినందనలు

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో జనసేనాని పవన్ కల్యాణ్ విజయం పట్ల టాలీవుడ్ అగ్ర కథానాయకుడు వెంకటేశ్ ట్వీట్టర్ ఎక్స్ ద్వారా స్పందించారు. ప్రియమైన పవన్ కల్యాణ్ చారిత్రక విజయం సాధించినందుకు కంగ్రాచ్యులేషన్స్. ఇంతటి ఘన విజయాన్ని అందుకోవడానికి నీకంటే అర్హులెవరూ లేరు మిత్రమా. నువ్వు మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఇకమీదట కూడా నీ కఠోర శ్రమతో, నీ శక్తితో, ప్రజలకు సేవ చేయాలన్న అంకితభావంతో స్ఫూర్తి కలిగిస్తూనే ఉండాలని కోరుకుంటున్నాను..' అంటూ వెంకీ ట్వీట్ చేశారు.

ఎన్డీయే నేతగా మోడీ ఏకగ్రీవ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

చెందారు. చాలా సుదీర్ఘ విరామం.. దాదాపు 6 దశాబ్దాల తర్వాత దేశ ప్రజలు వరుసగా మూడోసారి సంపూర్ణ మెజారిటీతో బలమైన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మోదీ నేతృత్వంలో ఐక్యంగా పోరాడి గెలిచినందుకు గర్విస్తున్నామని పేర్కొన్నారు. భారతదేశ వారసత్వాన్ని పరిరక్షించడం ద్వారా.. దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి ఎన్డీయే ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తీర్మానంలో నేతలు పేర్కొన్నారు. కేంద్రంలో బీజేపీ సారథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు ఎన్డీయే కూటమి ఏకగ్రీవ నిర్ణయం తీసుకుంది. ఎన్డీయే నేతగా నరేంద్ర మోదీ పేరుకు మద్దతు ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పాటు, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాసంలో సుమారు గంటన్నర సేపు జరిగిన ఎన్డీయే కీలక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వానికి మద్దతు లేఖలను కూటమి కీలక భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జేడీయూ నేత నితీష్ కుమార్ అందజేశారు. కాగా, ఎన్డీయే కీలక సమావేశం పూర్తికావడంతో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకునేందుకు ఎన్డీయే ప్రతినిధి బృందం సిద్ధమవుతోంది. రాత్రి 7.30 గంటలకు రాష్ట్రపతిని కలుసు కోనున్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతించాల్సిందిగా రాష్ట్రపతిని ప్రతినిధి బృందం కోరనుంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం తమకు ఉందంటూ భాగస్వామ్య పార్టీల మద్దతుతో కూడిన లేఖను అందజేయ నుంది. మూడోసారి ప్రధానమంత్రిగా మోదీ ఈనెల 8న ప్రమాణస్వీకారం చేసేందుకు నిర్ణయించినట్టు పార్టీ వర్గాల సమాచారం. లోక్‌సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ సొంతంగా 240 సీట్లు గెలుచుకున్నప్పటికీ మెజారిటీకి దూరంగా ఉండిపోయింది.

అయితే, బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే కూటమి 292 సీట్లు గెలుచుకోవడంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మెజారిటీ మార్క్ 272ను అవలీలగా దాటింది. కాగా, 18వ లోక్‌సభ ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తూ, 17వ లోక్‌సభను రద్దు చేయాల్సిందిగా కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. అనంతరం ప్రభుత్వ రాజీనామాను ప్రధాన మోదీ స్వయంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేశారు. వెంటనే ఆమోదించిన రాష్ట్రపతి కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంత వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు.

చంద్రబాబు పిలిస్తే వెళ్తా..

- సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): ఆంధ్రప్రదేశ్‌లో కూటమి విజయంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ఏ ప్రభుత్వం వచ్చినా ఆ ప్రభుత్వంతో సామరస్యంగానే ముందుకు వెళ్లి రాష్ట్ర సమస్యలు పరిష్కరించుకుంటామని చెప్పారు. ఈ విషయాన్ని గతంలో కూడా చెప్పానంటూ ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా ఏపీ ప్రత్యేక హోదా అనే అంశం చట్టబద్ధతతో కూడుకున్న హామీ అంటూ రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు రాహుల్ గాంధీ కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. ఈ అంశంపై తమ పార్టీలో చర్చించిన తరువాత చంద్రబాబుతో మాట్లాడుతానంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఏపీలో త్వరలో జరగబోయే ప్రమాణస్వీకారోత్సవానికి చంద్రబాబు పిలిస్తే తప్పకుండా వెళ్తానంటూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇదిలా ఉంటే ఏపీలో ఎన్నికల ఫలితాలు వెలువడిన సందర్భంగా టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇరు రాష్ట్రాలకు సంబంధించిన ప్రతి విషయంలోనూ సామరస్యంగా ముందుకువెళ్తామంటూ సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, ఏపీలో మే 13న అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలు జరిగాయి.

జూన్ 4న ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కూటమి అధిక సీట్లను కైవసం చేసుకుంది. ఇటు వైసీపీ కేవలం 11 సీట్లలో మాత్రమే గెలిచింది. కనీసం ప్రతిపక్ష హోదా వచ్చేందుకు కావాల్సిన సీట్లలో కూడా గెలవలేకపోయింది. ఊహించని విధంగా కూటమి అధిక సీట్లు గెలుచుకుంది. దీంతో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రముఖులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటు ఎన్డీఏ కూటమిలో కూడా టీడీపీ, జనసేన పార్టీలు కీలక పాత్ర పోషించనున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ, బీజేపీ అగ్రనేతలు ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎన్డీఏ కూటమిలో ఓ పదవిని కూడా ఆఫర్ చేయగా, చంద్రబాబు ఆలోచించి చెబుతానంటూ పేర్కొన్న విషయం తెలిసిందే.

హైదరాబాద్‌లో

మారిన వాతావరణం

సాయంత్రం అనూహ్యంగా భారీ వర్షం

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): హైదరాబాద్ మహానగరంలో ఉన్నట్లుండి వాతావరణం ఒక్కసారిగా చల్లగా మారిపోయింది. జంట నగరాలలో చాలా ప్రాంతాల్లో మధ్యాహ్నం ఎండవేడి బాగానే ఉండగా, అయితే సాయంత్రం కాగానే ఒక్కసారిగా దట్టమైన మేఘాలు కమ్ముకున్నాయి. దీనితో నగరంలోని అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఇక జంట నగరలలో కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీ, రాయదుర్గం ఇలా అనేక ప్రాంతాల్లో గాలి ఉరుములతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఇక సిటీ మరో వైపు చూస్తే.. బంజారా హిల్స్, జూబ్లీ హిల్స్, పంజాగుట్ట, పాత బస్తీ, మలక్ పేట, నాంపల్లి, నారాయణగూడ, బషీర్ బాగ్, అబిడ్స్ ప్రాంతాల్లో కూడా ఎడతెరపి కూడిన వర్షం కురుస్తోంది.

దింతో నగరంలోని అధికారులు అప్రమత్తయ్యారు. ముఖ్యంగా వాహనదారులు చాలా జాగ్రత్తగా వాహనాలను నడుపుతూ క్షేమంగా ఇంటికి వెళ్లాలని కోరారు. గత రెండు మూడు రోజులుగా ఉదయం పూట వాతావరణం వేడిగా ఉన్న సాయంత్రం అయ్యేసరికి వరసలు కురుస్తున్నాయి. దీనితో నగర ప్రజలు కాస్త ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందుతున్నారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదలడంతో తెలుగు రాష్ట్రాలపై ప్రభావం చూపుతున్నాయి. మూడు రోజుల కిందట నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించాయి. అదేరోజు అటు ఆంధ్రప్రదేశ్ లో పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. తెలంగాణలోనూ గత మూడు రోజుల నుంచి ఏదో చోట తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం వాతావరణం ఒక్కసారిగా మారి పోయింది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. సాయంత్రం ఆఫీసు నుంచి ఇంటికి బయలుదేరే సమయంలో వాన పడటంతో ట్రాఫిక్ సమస్య తలెత్తింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు కొన్ని మార్గాల్లో ఇబ్బందిపడ్డారు.

అమీన్‌పూర్, కిష్టారెడ్డిపేట, కూకట్ పల్లి, లింగంపల్లి, కొండాపూర్, మాదాపూర్, నిజాంపేట తదితర ప్రాంతాల్లో వర్షం దంచికొడుతోంది. సరూర్ నగర్, సైదాబాద్ లలో వర్షం పడుతోంది. అటు మియాపూర్ నుంచి ఇటు వనస్థలిపురం వరకు సికింద్రాబాద్, హైదరాబాద్ వ్యాప్తంగా మరికొన్ని గంటలపాటు వర్షం కురుస్తుందని తెలంగాణ వెదర్ మ్యాన్ తెలిపారు. నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం దక్షిణ ఆంధ్రప్రదేశ్ దాని పరిసర ప్రాంతాలలో సముద్రమట్టానికి 3.1 నుంచి 4 కిలో మీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. దీని ప్రభావం, నైరుతి రుతుపవనాల వ్యాప్తితో మరో రెండు, మూడు రోజులు తెలంగాణలో పలు జిల్లాల్లో వర్షాలు కురవనున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వర్ష సూచన ఉన్న జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసి ప్రజల్ని అప్రమత్తం చేశారు. సిద్దిపేట, నిజామాబాద్, జగిత్యాల, వికారాబాద్, కామారెడ్డి జిల్లాల్లోనూ వర్షం కురిసే అవకాశం ఉందని వెదర్ మ్యాన్ అంచనా వేశారు. ఈ జిల్లాలతో పాటు మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి జల్లుల నుంచి మోస్తరు వర్షం కురవనుంది. జీహెచ్ఎంసీ ప్రాంతాల ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వచ్చే సమయంలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

సీఎం పదవికి నవీన్ పట్నాయక్ రాజీనామా

(మొదటి పేజీ తరువాయి)

విజయ దుందుభి మోగించింది. రాష్ట్రంలో మొత్తం 147 అసెంబ్లీ స్థానాలు ఉండగా, అందులో బీజేపీ 78 అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో బీజేపీకి మెజారిటీ సీట్లు దక్కాయి. బిజదకు 51 సీట్లు, కాంగ్రెస్ కు 14 సీట్లు, ఇతరులకు 4 సీట్లు దక్కాయి. దీంతో ఆ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బీజేపీకి మెజారిటీ సీట్లు వచ్చాయి. అదేవిధంగా ఒడిశాలో మొత్తం 21 లోక్ సభ స్థానాలు ఉండగా 20 చోట్లా కూడా బీజేపీ విజయం సాధించింది. మిగతా ఒక్కచోట మాత్రం కాంగ్రెస్ విజయం సాధించింది. అయితే, లోక్ సభ ఎన్నికల్లో బిజూ జనతా దళ్ పార్టీ మాత్రం ఒక్క స్థానాన్ని కూడా దక్కించుకోలేకపోయింది. ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో అధిక సీట్లను కైవసం చేసుకోవడంతో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో భారీ చర్చ నడుస్తోంది. రెండున్నర దశబ్దాల తరువాత రాష్ట్ర సీఎంగా కొత్త వ్యక్తి రానుండటంతో ఆ రాష్ట్ర రాజకీయాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొన్నది. బీజేపీ తరఫున కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర మాజీ మంత్రి జోయల్ ఓరం, బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు భైజయంత్ పండ ముఖ్యమంత్రి రేసులో ఉన్నట్లు సమాచారం.అయితే, వీరంతా లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించడంతో ఒడిశా సీఎంగా కొత్తవారిని బీజేపీ పరిచయం చేసే అవకాశం ఉందంటూ స్థానికంగా వార్తలు వినిపిస్తున్నాయి. ఒడిశాను 24 ఏళ్లపాటుగా ఏకధాటిగా పాలించినటువంటి బిజూ జనతా దళ్ అధినేత నవీన్ పట్నాయక్ కు తొలిసారి ఓటమి ఎదురవ్వడం, నవీన్ పట్నాయక్ కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎవరిని తీసుకువస్తుందనే విషయంపై ఉత్కంఠ ఆ రాష్ట్రంలో ప్రస్తుతం కొనసాగుతోంది.

శ్రీలంకను వణికిస్తున్న భారీ వర్షాలు..

(మొదటి పేజీ తరువాయి)

కొలొంబోలో 7 జిల్లాలు వరదల్లో చిక్కుకున్నాయి. దీంతో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ఒక్క రోజే 15మంది మృత్యువాత పడ్డారు. రతన్ పూర్ జిల్లాలో వరదల కారణంగా ఆరుగురు మృతి చెందగా..కొండచరియలు విరగడంతో మరో ముగ్గురు దుర్మరణం చెందారు. విపరీతమైన ఈదురుగాలులకు చెట్లు విరిగిపడడంతో ఒక్కరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా ఉండగా, వరదల ధాటికి మరో 15మందికి పైగా గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు.దేశ రాజధాని కొలొంబోతోపాటు రతన్ పూర్ ప్రాంతాల్లో సుమారు 300 మిల్లీమీటర్ల వర్షం నమోదైంది. లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. ఈ వరదల ధాటికి 4వేలకు పైగా ఇళ్లు పాక్షికంగా దెబ్బతినగా.. 100కుపైగా ఇళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. అదే విధంగా రోడ్లు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పలు చోట్ల స్తంభాలు సైతం నేలమట్టం కావడంతో ముందస్తుగా అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు.వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఇందుకోసం ప్రత్యేకంగా పడవలతో కూడిన శ్రీలంక సైన్యం బృందాన్ని పంపించి సహాయక చర్యలు చేపట్టింది. ముంపునకు గురైన ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో రెడ్ అలర్ట్ జారీ చేశారు. కాగా, వర్షాలు పడే ప్రాంతాల్లో ఇప్పటికే అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.

ఉత్తరకాశీలో ఘోర విషాదం..

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా 18 మంది హిమాలయాల్లో చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో 5మందిని ఉత్తరాఖండ్ విపత్తు నిర్వహణ బృందాలు కాపాడాయి. మిగతా వారిని కూడా రక్షించేందుకు ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టింది. ట్రెక్కింగ్ బృందం గత నెల 29న 22మందితో కలిసి హిమాలయన్ వ్యూ ట్రెక్కింగ్ ఏజెన్సీ వద్దకు వెళ్లారు. అయితే హిమాలయాల్లో సుమారు 4,400 మీటర్ల ఎత్తులో సహస్త్రతల్ సరస్సు ఉంది. ఇక్కడకు వెళ్లిన బృందం.. తిరుగు ప్రయాణంలో దారి తప్పారు. ఒక్కసారిగా ప్రతికూల వాతావరణం ఏర్పడడంతో ఈ ప్రమాదం జరిగినట్లు విపత్తు శాఖ తెలిపింది. అయితే ఇందులో 18 మంది కర్ణాటకకు చెందిన ట్రెక్కర్లు ఉండగా.. ఒక్కరు మహారాష్ట్రకు చెందిన వ్యక్తి ఉన్నారు. వీరందరినీ ముగ్గురు అక్కడే ఉన్న స్థానిక గైడ్లు తీసుకెళ్లినట్లు సమాచారం. వీరంతా ఎంతసేపటికి బేస్ క్యాంపునకు చేరుకోకపోవడంతో ట్రెక్కింగ్ ఏజెన్సీ అప్రమత్తమై చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం అందడంతో హెలికాప్టర్ సహాయంతో ఎస్డీఆర్ఎఫ్ గాలిస్తున్నట్లు ఉత్తరకాశీ కలెక్టర్ తెలిపారు. ఇదే కాకుండా సహాయక చర్యల కోసం ఇండియన్ నేవీకి సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. దారి తప్పిన వారి ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపు చేపడుతున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అలాగే జాడ తప్పిన ట్రెక్కింగ్ బృందం ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఏరియల్ రిస్క్యూ ఆపరేషన్ చేపట్టినట్లు వివరించారు. హెలిప్యాడ్, మట్లీ, హర్సిల్ వంటి సహాయక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే ఆ ప్రాంతానికి రక్షణ సిబ్బందితోపాటు వైద్య బృందం పంపించినట్లు తెలిపారు. అంతకుముందు ఉత్తరకాశీ, భట్వాడీ ఆస్పత్రులను అప్రమత్తం చేయడంతోపాటు తక్షణ వైద్యం కోసం అంబులెన్స్‌తో పాటు హెలికాప్టర్లను పంపినట్లు వివరించారు.

17వ లోక్‌సభ రద్దు కోరిన ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అలాంటి పరిస్థితి వస్తే మళ్లీ ఎన్డీయే అధికారంలోకి రావడం కష్టమే. బీహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గురించే ఎక్కువగా చర్చ జరుగుతోంది. అయితే ఇరువురు నేతలు మాత్రం ఇప్పటికే ఎన్డీయేతోనే ఉంటామనే సంకేతాలు ఇచ్చారు. బుధవారం ఢిల్లీలో ఎన్డీయే సమావేశంలో పాల్గొనేందుకు దాని మిత్రపక్షాల ప్రముఖ నేతలు ఢిల్లీ చేరుకున్నారు. నితీష్ కుమార్ కూడా ఢిల్లీ చేరుకున్నారు. చంద్రబాబు నాయుడు , పవన్ కళ్యాణ్ ఢిల్లీకి బయలుదేరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ఏర్పాటు, తదుపరి వ్యూహంపై చర్చించనున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని బీజేపీ పూర్తిగా ధీమాగా ఉంది. ఈ కారణంగానే జూన్ 7న పార్లమెంట్ హౌస్‌లో ఎన్డీయే ఎంపీలందరితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాని మోదీ అధ్యక్షతన ఈరోజు కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఉదయం 11.30 గంటలకు ప్రారంభమైన ఈ సమావేశంలో ఎన్నికల ఫలితాలను సమీక్షించడంతో పాటు ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని కేబినెట్ సిఫార్సు చేసింది. దీనిపై లోతుగా చర్చించిన తర్వాతే ప్రధాని మోదీ రాష్ట్రపతి భవన్‌కు చేరుకున్నారు.

17వ లోక్‌సభ రద్దు : ప్రకటన విడుదల చేసిన రాష్ట్రపతి భవన్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు. రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడింది. జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్-క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను' అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది.

కాంగ్రెస్ వైఫల్యాలే బిజెపిని గెలిపించాయి

సిపిఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యాలే భారతీయ జనతా పార్టీకి ఎక్కువ సీట్లు తెచ్చి పెట్టాయని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. బీఆర్ఎస్.. బీజేపీకి ఓట్లు పోలరైజ్ కాలేదు.. బీఆర్ఎస్ కు ఎక్కడ డిపాజిట్లు కోల్పోలేదు.. కాంగ్రెస్‌కి రాజకీయ ఐక్యేత లేదు.. కాంగ్రెస్ వామపక్షాలకు అన్యాయం చేసింది అని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ వారికి కాంగ్రెస్ టికెట్లు ఇచ్చి తప్పు చేసింది.. ఎక్కడైతే బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి టికెట్లు ఇచ్చారో వాళ్ళే ఓడిపోయారు అంటూ నారాయణ ఆరోపించారు.క, ఏపీలో చంద్రబాబు ముందుగా జగన్ కు ధన్యవాదాలు చెప్పాలి అని సీపీఐ నారాయణ అన్నారు. జగన్ ఇంటికి వెళ్లి బాబు విష్ చేయాలన్నారు. అందరికంటే జగన్ ఎక్కువ కష్ట పడ్డాడు.. వామపక్షాల ఓట్ల శాతం పెరిగిందన్నారు. అలాగే, ఏపీలో ఎవరికి అంతుపట్టని ఫలితాలు వచ్చాయి.. గెలిచిన చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ కు అభినందనలు.. కాగా, జగన్ మీద ఉన్న వ్యతిరేకత ఎన్డీయే కూటమికీ కలిసి వచ్చింది అన్నారు. మోడీకి చంద్రబాబు, నితిష్ కుమార్ లేక పోతే ప్రధాని కాలేడూ అంటూ ఆయన ఎద్దేవా చేశారు. ఖచ్చితమైన ప్రతిపాదన చంద్రబాబు కేంద్ర దగ్గర పెట్టాలి..విభజన హామీలు నెరవేర్చుకోవాలి.. ఏపీకి ఫండ్స్ ఇప్పించుకోవాలి.. రాష్టాన్ని తాకట్టు పెట్టేలా కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం పని చేయాలి.. గత ప్రభుత్వం చేసిన పొరపాటును చంద్రబాబు గుణపాఠంగా తీసుకోవాలని నారాయణ చెప్పారు.

కుక్కలు కాటేసిన చిన్నారులను పరామర్శించిన
బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ఏం శ్రీలత ప్రేమ్ గౌడు

కుక్కల దాడులను నివారించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- మేయర్ లతా ప్రేమ్ గౌడ్

రాజేంద్ర నగర్,జూన్ 5 (నమస్తే ఉదయం): బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్‌లో వికాస్ నగర్ కాలనీలో పిచ్చికుక్క ఇద్దరు చిన్న పిల్లల్ని, ఒక మహిళను చాలా దారుణంగా కరవడం జరిగింది. ఈ సంఘటను తెలుసుకున్న మేయర్ లతా ప్రేమ్ గౌడ్ వాళ్ళ ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగిందన్నారు. అలాగే వాళ్లకు తక్షణ సాయం కింద వైద్య ఖర్చుల కోసం చిన్న సహాయం చేయడం జరిగినదన్నారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీలత ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ... కుక్కల దాడులను నివారించేందుకు మున్సిపల్ ప్రత్యేక విభాగం అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

విద్యా, పరిశోధనలతోనే

దేశాభివృద్ధి

- సోల్విక్ సంస్థ సీఈవో లక్ష్మిరావు

మొయినాబాద్ జూన్ 05 (నమస్తే ఉదయం): విద్యా, శాస్త్ర పరిశోధనతోనే దేశాభివృద్ధికి కీలకమని సోల్విక్ సంస్థ సీఈవో, మాజీ మిస్సెస్ ఇండియా లక్ష్మిరావు అన్నారు. మండల పరిధిలోని భాస్కర ఫార్మసీ కళాశాలలో విద్యార్థుల అభివృద్ధి కోసం పరిశోధనలు, నూతన టెక్నాలజీతో ఉపయోగించేందుకు పరిశోధన కేంద్రంలో లక్ష్మిరావు సహాయంతో నూతనంగా పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బుధవారం శాస్త్ర పరిశోధన కేంద్రాన్ని సోల్విక్ సంస్థ సీఈవో లక్ష్మిరావు జ్యోతిప్రజ్వాలన చేసి ప్రారంబించారు. ఆమె మాట్లాడుతూ విద్యా, శాస్త్ర పరిశోధనలు దేశాభివృద్ధిలో ఎంతో భూమిక చేస్తుందని అన్నారు. భాస్కర ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ప్రయోగాలను ఆధునత పరికరాలు సమకూర్చడం జరిగిందని తెలిపారు. ఏ దేశమైన అభివృద్ధి చెందాలంటే శాస్త్ర పరిశోధన విజ్ఞానం ఉన్నప్పుడే విద్యార్థుల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని తెలిపారు. భారతదేశం ముఖ్యంగా హైదరాబాద్ ఫార్మసీ హబ్ అని, ఇది విద్యార్థులకు ఎంతో మేలు చేస్తుందని సూచించారు. భాస్కర విద్యా సంస్థల కార్యదర్శి జే.వి. కృష్ణారావు మాట్లాడుతూ కొత్త ప్రయోగశాలలతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. లక్ష్మిరావు కళాశాలలో ఏర్పాటు చేసిన పరిశోధన శాల విద్యార్థులకు నైపుణ్యాన్ని అందిస్తాయని అన్నారు. ఇది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చింతకింది సంజయ్, ప్రిన్సిపల్ అవనాపు శ్రీనివాస్ రావు, కిషోర్బాబు, రమణ, ఉదయి చంద్రిక, మహ్మద్ సుమలత, నాగరాణి, కరుణాకర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ఎంపీగా గెలిచిన డీకే అరుణను సన్మానిస్తున్న రాజేంద్రనగర్ బిజెపి నాయకులు

చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని సన్మానిస్తున్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్

మెదక్ ఎంపీగా గెలిచిన రఘునందన్ రావుల సన్మానిస్తున్న వై శ్రీధర్

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపొందిన ఎంపీలకు ఘనంగా సత్కారం...

రాజేంద్రనగర్,జూన్05(నమస్తే ఉదయం):

చేవెళ్ళ,మెదక్,పాలమూరు పార్లమెంట్ సభ్యులుగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రఘునందన్ రావు,డికె అరుణలను బిజెపి నాయకులు, కార్యకర్తలు బుధవారం వారిని మర్యాదపూర్వకంగా కలిశారు.రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ ఆధ్వర్యంలో తరలివెళ్లి పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.

ఈ సందర్భంగా గెలుపొందిన ఎంపీలకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అంజన్ కుమార్ గౌడ్,కొమురయ్య తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

చెత్త సేకరణ ఆటోకు 5వ వార్షికోత్సవం మహోత్సవాలు

రాజేంద్రనగర్ ,జూన్ 5(నమస్తే ఉదయం): బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 9వ,10వ డివిజన్ల పరిధిలో చెత్తను సేకరించే ఆటోకు బుధవారం ఐదవ వార్షికోత్సవాన్ని నిర్వహించారు.ఆటో నడుపుతున్న డ్రైవర్ తో పాటు సిబ్బంది జవాన్ అందరూ కలిసి ఆటోను శుభ్రపరిచి అందంగా అలంకరించారు.కట్ట మైసమ్మ దేవాలయం వద్ద పూజలు నిర్వహించారు.అనంతరం కేక్ కట్ చేసి ఐదవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఐదు సంవత్సరాల క్రితం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆటోలో డ్రైవర్ యుగేందర్ కు అందజేశారు.నాటి నుండి యుగంధర్ ప్రతి సంవత్సరం ఇదే రోజున ఆటోకు వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నాడు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...తమకు జీవనాధారమైన ఆటోకు ప్రతి సంవత్సరం వార్షికోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.కార్పొరేషన్ కమీషనర్ మేనేజర్ తో పాటు కార్పొరేటర్లు లంకల నిఖిల సంగారెడ్డి,ప్రశాంత్,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జవాన్ జగన్, సిబ్బంది శీను స్వామి, భాగ్యమ్మ, మల్లమ్మ,సబితమ్మ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

National Academy of Agricultural Sciences
FOUNDATION DAY
&
31st ANNUAL GENERAL BODY MEETING
RAJENDER PARSAD
WS LAKRA
KM BUJARBARUAH
HIMANSHU PATHAK
PK JOSHI
Annual General Body Meeting

డాక్టర్ మాగంటి శేషుమాధవ్న్ ప్రతిష్టా త్మక నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రి కల్చరల్ సైన్సెస్ (జాతీయ వ్యవసాయ అకాడమీ) ఫెలో" పురస్కారం

రాజేంద్రనగర్, జూన్ 5 (నమస్తే ఉదయం): భారత వ్యవసాయ పరిశోధనా మండలి -కేంద్రపోగాకు పరిశోధనా సంస్థ డైరక్టర్ గా పని చేస్తున్న డాక్టర్ మాగంటి శేషుమాధవ్న్ ప్రతిష్టా త్మక నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రి కల్చరల్ సైన్సెస్ (జాతీయ వ్యవసాయ అకాడమీ) ఫెలో" పురస్కారం లభించింది. న్యూఢిల్లో బుధవారం నాడు జరిగిన నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరర్ సైన్సెడ్ వ్యవస్థాపక దినోత్సవం సంధర్భగా జరిగిన ప్రత్యేక సదస్సులో, వాడమీ అభ్యక్షులు, భారత వ్యవసాయ పరిశోధనా మండలి,్ర డైరక్టర్ జనరల్ డాసర్ హేమాంశు పాఠక్ ఈ ప్రతిష్టాత్మక ఫిలో పురస్కారాన్ని డ్వార్ మాగంటి శేషుమాధవకు అందచేశారు. వరంగల్ జిల్లా హనునుకొండడు. చెందిన డా? మాగంటి శేషుమాధవ్ గత మూడు దశాబ్దాలుగా వ్యవసాం య రంగంలో వరి, పోగాకు పంటలపై పలు విశేష పరిశోధనలు చేసి నందుకు గాను ఈ ప్రతిష్టాత్మక ఫెల్ పురస్కారం లభించింది. వరి పంటకు తీవ్రనష్టం కల్గించే అగ్గి తెగులు, ఆదు నుచ్చుతూగులు, మెడ విరుపు తెగులు వంట వ్యాధులను తప్పుడుని, వ్యాధినిరోధకతను కలుగ చేసే ఆధ్యా జన్యువులపై ప్రత్యేక పరిశోధనలు చేశారు. కాండం తొలిచే పురుగునం తప్పుకునే, నిరోధకతను కల్గించే జన్యు సంపద కల వరి మొక్కలను గుర్తించడంతో ప్రత్యేక సరోధనలు చేశారు. జన్యుక్రమాన్ని ఆవిష్కరించడంలో పోతడ పాత్ర పోషించాను వరి పంటలో అధిక దిగుబడి చిచ్చే కురు దంగణాలు CDR Rడీన్ - 51, 55,57, 60,62, 63) రూపొందించడంలో మున్నిపాత్ర పోషించారు. దేశనాస్త్రంగా ఈ వంగడాలు పురాష్ట్రాలకి గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, "భత్తీన భక్తి, గణ్, మసాస్త్రి, బొనాలకు విస్తృత ప్రాచుర్యం పొంసాయి. పొగాకు పంటతో క్యాన్సర్ కారకాలను తగ్గించే ప్రత్యేక పరిశోధనలకు డా. తీస్సుమాధర్ శ్రీకారం చుట్టారు. అమెరికాలోని బనో వ్వైట్ యానినల్లితి నుంచి మాకులరాకు మాలడి బయోటి బడీ బాగ గంగా పోన్స్ డాకోర్ల్ పట్వా రందుకున్నారు. ఆయన 178 పరిశోధన పత్రాలను పలు అంతర్జాతీయ సైన్స్ జర్నల్‌లో ప్రచురించారు.

అందరి కృషితోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం..

అడిషనల్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆంజనేయులు

రాజేంద్రనగర్,జూన్05(నమస్తే ఉదయం): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని జిల్లా అడిషనల్ స్పెషల్ కోర్టు న్యాయమూర్తి ఆంజనేయులు కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ కోర్టు ప్రాంగణంలో బుధవారం న్యాయవాదులతో కలిసి మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆంజనేయులు మాట్లాడుతూ...

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు.

భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుంది...! కొట్టవద్దని కోరారు. పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని,ప్రజల భాగస్వామ్యం..

సమిష్టి బాధ్యతతోనే పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుందని తెలిపారు.ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతుందన్నారు.కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి ఒక్కరూ తమ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణను ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. మనవంతు బాధ్యతగా కాలుష్యాన్ని, ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలని, మొక్కలను పెంచడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని ఆయన కోరారు.అప్పుడే ముందు తరాలకు మంచి వాతావరణాన్ని అందించిన వాళ్లమవుతాని వివరించారు.వాతావరణంలో వస్తున్న మార్పులను గమనించిన ప్రపంచ దేశాలు పర్యావరణ పరిరక్షణ కోసం 1972 జూన్ 5న ఐక్యరాజ్యసమితి పర్యావరణ పరిరక్షణ రోజుగా ప్రకటించిందని వెల్లడించారు.రాజేంద్రనగర్ 11,12 మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తులు ఎస్ఎంటి నీలం,రాజ్ కిరణ్, రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శీలం వెంకట్ రెడ్డి,కార్యదర్శి ఎల్ .శ్రీధర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రవికాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

Hyderabad, Telangana | 2024.06.05 11:22

WORLD ENVIRONMENT DAY
abad, Telangana | 2024.06.05 11:15

మొక్కలతోనే మానవ మనుగడ..

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత..

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి..

రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్

రాజేంద్రనగర్,జూన్05(నమస్తే ఉదయం): మానవ మనుగడకు మొక్కలే ఆధారమని, ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ పిలుపునిచ్చారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అత్తాపూర్ లోని జివిపి ఎలిమినేట్ ప్రాంగణంలో జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం డ్రాయింగ్ పోటీ-భూముల పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే అంశంపై రాజేంద్రనగర్‌లోని ప్రేరణ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా చెత్త నుండి జివిపిని కొనసాగించినందుకు ఎస్ఎఫ్ఐ వెంకటేష్‌ను ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డిప్యూటీ కమిషనర్ కె.రవికుమార్ మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు.పెరుగుతున్న కాలుష్యంతో పర్యావరణం కలుషితమవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ కనీసం ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు.ప్రకృతి అందంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.మొక్కలను నాటడంతోపాటు వాటిని సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలన్నారు. గ్రామంలో ప్రకృతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు నీడతోపాటు స్వచ్ఛమైన గాలిని అందించాలని సూచించారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.మొక్కలు నాటే కార్యక్రమంలో వాటర్ వర్క్స్ జిఎం శ్యామ్ సుందర్ నాయక్,జెడ్ ఎస్ ఇన్చార్జి ఐ.డా.దీపా జైస్వాల్ ,శ్రీనివాసులు,యు బిడి మేనేజర్ ప్రసన్న కుమార్,సర్కిల్ పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీకోటిలింగేశ్వరదత్తదేవస్థానము కొత్తకోట యొక్క సప్తమాదశ వార్షిక బ్రహ్మోత్సవాలకు రాయచూరు శివాచార్య స్వామివారి రాక...

కొత్తకోట, జూన్ 5(నమస్తే ఉదయం): కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటిలింగేశ్వర దత్తదేవ స్థానము సప్తమాదశ (పదిహేడవ) వార్షిక బ్రహ్మోత్సవాలకు రాయచూర్ శాంతమల్ల శివాచార్య మహాస్వామి శ్రీశ్రీశ్రీ 108 సావిర దేవర సంస్థాన కిల్లేబృహన్మఠాధీశులు హాజరుకానున్నారని ప్రియా కమిటీ ప్రతినిధులు తెలిపారు.

ఈ నెల 19న జరిగే మహా శక్తివంతమైన కాలభైరవ పాశుపత హెూమాలలో పాల్గొనే భక్తులను ఆశీర్వదించి కాలభైరవ రక్ష కంకణాలు అందచేస్తారు.

చేవెళ్ల ఎంపీగా విజయం సాధించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డికి విశ్వగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న తోకల శ్రీనివాసరెడ్డి, తోకల శ్రీశైలం రెడ్డి

కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఘన సన్మానం..

రాజేంద్రనగర్,జూన్05(నమస్తే ఉదయం): చేవెళ్ల పార్లమెంట్ సభ్యులుగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి నాయకులు,కార్యకర్తలు బుధవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.బిజెపి సీనియర్ నాయకులు తోకల శ్రీశైలం రెడ్డి, రాజేంద్రనగర్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే,మైలార్ దేవులపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కొండా విశ్వేశ్వర్ రెడ్డికి పూలమాలలు,పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో ఘనంగా సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ...కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేవెళ్ల పార్లమెంట్ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కొండా విశ్వేశ్వర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిజెపి నాయకులు

పర్యావరణం మానవ మనుగడకు ఎంతో అవసరం

- పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి

మొయినాబాద్ జూన్ 05 (నమస్తే ఉదయం): ప్రకృతి మానవ మనుగడకు ఎంతో అవసరమని హిమయత్ సాగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పరిసరాలు పరిశుభ్రత, పచ్చదనం రక్షించుకుందాం అనే నినాదంతో గ్రామ పంచాయతీ వద్ద బుధవారం ప్రతిజ్ఞ చేశారు. హిమాయత్నగర్, అజీజ్ నగర్, కేతిరెడ్డిపల్లి, ఆయా గ్రామాల్లో రోడ్ల ఇరుపక్కల ఉన్న చెత్తను తొలగించి ఎదుగుతున్న నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి, రంజితక్కుమార్లు మాట్లాడుతూ ప్రకృతి వినాశనంతో మానవుడికి ఎంతో కీడు అని అన్నారు. మానవ మనుగడ కోసం ఇప్పటికైనా ప్రజలు వరిసరాల పరిశుభ్రత, పచ్చదనంను కాపాడుకునేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. వర్యావరణాన్ని పరిరక్షించుకున్నప్పుడే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు చేయి చేయి కలువుతూ మొక్కలు నాటుదామన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరుపుకోవడం మనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిమాయత్ సాగర్ అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, కవిత, పంచాయతీ సిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్

నా గురించి మాట్లాడే ముందు జాగ్రత్త

మీడియా సమావేశంలో ఎంపి రఘునందన్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): పట్టపగలు నోట్ల కట్టలతో దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని సమాజానికి తెలుసు అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఘాటు విమర్శలు చేశారు. బుధవారం ఆయన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సొంత జిల్లాల్లో ఎమ్మెల్సీ, ఎంపీ గెలిపించుకోలేని రేవంత్ రెడ్డి పొంకణాలు కొడుతున్నారని, నేను ఎవరి దయాదాక్షణ్యాల మీద గెలవలేదన్నారు. మల్కాజ్ గిరి సీటు ఎంతకు అమ్ముకున్నావు రేవంత్ రెడ్డి చెప్పాలని రఘునందన్ రావు అన్నారు. సిట్టింగ్ సీటు మల్కాజ్ గిరి ఓడిపోతే మాట్లాడని రేవంత్ రెడ్డి కి మెదక్ గురించి ఎందుకు..? అని, హరీష్ రావు నాకు మద్దతు ఇచ్చారనీ తప్పుడు ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో నీళ్ల మంత్రిగా ఉన్న హరీష్ రావును ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ఆయన వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి డబ్బులు పంచుతుంటే ఎందుకు ఆపలేకపోయావు..? అని ఆయన ప్రశ్నించారు.

అంతేకాకుండా..'ఒక్క పోలీస్ కూడా రేవంత్ రెడ్డి మాటలు వినడం లేదు. రేవంత్ రెడ్డి ప్రియ మిత్రుడు హరీష్ రావును సిద్దిపేటలో ఓడించేది బీజేపీనే. రఘునందన్ రావు జై తెలంగాణ అని రోడ్డు ఎక్కినోడు, ఉద్యమంలో పాల్గొన్నాడు. రఘునందన్ రావుపై మాట్లాడేటప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి. ఎనిమిది చోట్ల విజయం సాధించిన కాంగ్రెస్ కు బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బదిలీ అయ్యిందా. హరీష్ రావు నాకు ఓట్లు వేయించారని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయానికి వచ్చి రేవంత్ రెడ్డి ప్రమాణం చేయాలి. నీలం మధు హరీష్ రావు శిష్యుడు కాదా..? నీలం మధును బలిపశువును చేసింది రేవంత్ రెడ్డి కాదా..? నీలం మధును హరీష్ రావు, రేవంత్ రెడ్డి కలిసి బకరాను చేశారు అని ఆయన అన్నారు. తెలంగాణ పౌరుషం ఉంటే.. 25 రోజుల్లో కేసీఅర్, హరీష్ రావును రేవంత్ రెడ్డి అరెస్ట్ చేయించాలని, రఘునందన్ రావు గురించి మాట్లాడే తప్పుడు రేవంత్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకోవాలన్నారు రఘునందన్ రావు. రేవంత్ రెడ్డి కన్న రెండు ఆకులు ఎక్కువే చదివా అని ఆయన వ్యాఖ్యానించారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

హైదరాబాద్,జూన్5(నమస్తే ఉదయం): పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన పెంచుకోవాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహాత్మా జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. జీవించడానికి మన పర్యావరణం చాలా ముఖ్యమైనదని అన్నారు. వాతావరణ అనుకూలంగా ఉండే విధంగా పర్యావరణం పట్ల శ్రద్ధ వహించడం ముఖ్యంమని అన్నారు. అంతేకాకుండా గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను నివారించడానికి వివిధ నివారణ చర్యలను కూడా చేపట్టాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు అవగాహన పెంచుకోవాలని కోరారు. అప్పుడప్పుడు మొక్కలు నాటి పర్యవరణ రణలో భాగస్వాములు కావాలని కోరారు. గ్లోబల్ వార్మింగ్ తగ్గించుకోవడం కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం మన కర్తవ్యం, మనుగడకు, భవిష్యత్తు తరాలకు ప్రాథమిక అవసరం అని గుర్తు చేశారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు మొక్కలు నాటి పాఠశాల వాతావరణంలో పచ్చదనాన్ని నెలకొల్పాలని అన్నారు.

Printed and Published M. DAMODAR REDDY on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist,
Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. “RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.